క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దాచేపల్లి : విద్యుత్ సబ్‌స్టేషన్, లైన్ల మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ డి.నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. నడికుడి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి శ్రీనగర్‌కు వెళ్లే లైన్లకు మరమ్మతులు చేస్తున్నామని, శ్రీనగర్, పొందుగల, శ్రీనివాసపురం, రామాపురం, గామాలపాడు గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.

మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



దాచేపల్లి : మండలంలోని పొందుగల గ్రామ సచివాలయం సమీపంలో మహనీయుల విగ్రహాలను శుక్రవారం ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మగాంధీ, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను సర్పంచ్ షేక్ జరీనా ఇమామ్‌వలి ఆవిష్కరించారు. ఈ విగ్రహాలను గత 20 ఏళ్లుగా పట్టించుకోకపోవటంతో శిథిలావస్థకు చేరాయి. ఇటీవల సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన జరీనా విగ్రహాలకు మరమ్మతులు చేయించి పెయింట్స్ వేయించారు. దీంతో గ్రామస్తుల సమక్షంలో విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం, రాశి సిమెంట్స్ ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ మేనేజర్ సుధీర్‌రెడ్డి, సోమేశ్వరరావు, స్థానికులు సైదులు, జిలానీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్బన్ మార్కెట్‌తో పొదుపు మహిళల అభివృద్ధి



పిడుగురాళ్ల: అర్బన్ మార్కెట్‌తో పొదుపు సంఘాల మహిళలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని మెప్మా సీఎంఎం శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయం వద్ద శుక్రవారం అర్బన్ మార్కెట్ నిర్వహించారు. ఈ అర్బన్ మార్కెట్‌లో సుమారు 82 మంది పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన పలు ఉత్పత్తులను అమ్మకానికి ఏర్పాటు చేసి ప్రజలకు విక్రయించటం జరిగిందని తెలిపారు. అలాగే పట్టణ ప్రగతి యూనిట్‌లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో రకరకాల మసాల పౌడర్లను తయారు చేసే వారిని ప్రోత్సహించటం జరిగిందన్నారు. అందులో భాగంగానే మసాల ఉత్పత్తుల దుకాణాన్ని కూడా ప్రారంభించటం జరిగిందన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు ఈ మార్కెట్ ద్వారా అమ్మకాలు జరపటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మాచర్లలో ఘనంగా రిపబ్లిక్ డే

మాచర్ల: భారత దేశ చరిత్ర, గణతంత్ర దినోత్సవం చరిత్రాత్మకమైన పరిణామమని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో 125 అడుగుల ఎత్తులో ఉన్న భారీ జాతీయ జెండాను స్విచ్ నొక్కి ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎంతో కీలకపాత్ర పోషించారన్నారు. విజయవాడ నడిబొడ్డులో 206 అడుగుల ఎత్తులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి దేశంలోనే ఆయనకు సముచిత స్థానాన్ని అందించిన చరిత్ర సీఎం జగన్‌దని చెప్పారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రిపబ్లిక్ డే ఉత్సవాలలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, అబ్దుల్ జలీల్, కమిషనర్ ఈవీ రమణబాబు, ఆర్‌ఓ, మెప్మా ప్రాజెక్టు ఆర్పీలు భారీ స్థాయిలో ప్రజలు, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

పట్టణంలోని లాడ్జిల సెంటర్ ప్రాంతంలో ఉన్న స్వర్గీయ మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, సెక్రటరీ చిల్లంచర్ల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావుల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పోలూరి నరసింహారావు, ఎం.శ్రీనివాసశర్మ, పోలా శ్రీనివాసరావు, చిల్లంచర్ల సత్యనారాయణ, కొత్తమాసు వెంకటేశ్వర్లు, కజ్జం గురవయ్య, బోయ రఘురామిరెడ్డి, రంగా చెన్నయ్య, అన్నెం అనంతరామయ్య, కొత్తమాసు బ్రహ్మారావు, తిరివీధి నాగేశ్వరరావు, చుండూరు రోశయ్య, గోళ్ళ జనార్ధనరావు, బూదాల మరియమ్మ, మేడా వెంకటలక్ష్మి, లక్ష్మీ ప్రమీల, సామ్రాజ్యం, జూలకంటి వీరారెడ్డి, పోలిశెట్టి పిచ్చయ్య, మారం వాసు, రామారావు, ఆయా వార్డు కౌన్సిలర్లు తదితరులున్నారు.



బీఎల్‌ఓను సత్కరిస్తున్న తహసీల్దార్ రమేష్ కుమార్



మాచవరంలో గణతంత్ర వేడుకలలో అధికారులు, ప్రజాప్రతినిధులు



గురజాలలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



శిరిగిరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం



వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవం

ఊరూవాడా మువ్వన్నెల రెపరెపలు

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

గురజాల : మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు శుక్రవారం జరిగాయి. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ మోహన్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫణికుమార్ నాయక్, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రార్ అశోక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మీసాల దానియేలు జెండా వందన కార్యక్రమాలను చేపట్టారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయివీరారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, మన్నెం ప్రసాద్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

కారెంపూడి: గణతంత్ర వేడుకలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ సందేశమిచ్చారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ జి.శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ చిన మల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామాంజనేయులు పాల్గొన్నారు. గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగే శ్రీ చక్ర సిమెంట్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

దుర్గిలో గణతంత్ర దినోత్సవం

దుర్గి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 14వ ఓటర్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఎల్ శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ బీఎల్‌ఓగా అవార్డు స్వీకరించిన ముటుకూరు వీఆర్‌ఏ జాలాది బాలాజి సింగ్‌ను తహసీల్దార్ ఎం.రమేష్ కుమార్ సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏసూరి సాయిశంకర్, అడిగొప్పల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నలబోతు చిన్నబ్బాయి, దుర్గి సచివాలయంలో సర్పంచ్ రాయపాటి మాణిక్యం, కోలగుట్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ మద్దికర శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు, ధర్మవరం, శ్యామరాజుపురం, ముటుకూరు గ్రామాలలో ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసీ చైర్మన్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి పిల్లలకు మిఠాయిలు పంచారు.



విజయపురిసౌత్ పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ఎస్‌ఐ వెంకటకొండారెడ్డి

మాచవరంలో గణతంత్ర దినోత్సవం

మాచవరం: మండలంలోని గ్రామాల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం భారతీయుల జీవన, పాలనా విధానం కొరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆధ్వర్యంలో రూపొందించిన భారత రాజ్యాంగం ఆమోదించడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్య వ్యవస్థగా పేరుగాంచిందన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

విజయపురిసౌత్‌లో గణతంత్ర దినోత్సవం

విజయపురిసౌత్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయపురిసౌత్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ డి.వెంకటకొండారెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే లాంచీస్టేషన్‌లో మేనేజర్ శివారెడ్డి, హరిత రిసార్ట్‌లో మేనేజర్ శ్రీనివాస్, నాగార్జున కొండలో సీఏ వెంకటయ్య, ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం దుర్గా భవాని, ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి, ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సరోజిని, ఫిల్టర్ హౌస్‌లో జేఈ లక్ష్మీనారాయణ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.మేరీ మంజుల, పీటీజీ పాఠశాలలో జెడ్పీటీసీ మల్లుస్వామి, బి.కె.పాలెం చెంచుకాలనీ ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఆర్‌సీఎం పాఠశాలలో హెచ్‌ఎం సిస్టర్ సుజిత, క్యాంపు 2 పాఠశాలలో హెచ్‌ఎం మల్లికార్జునరావు, క్యాంపు 1 పాఠశాలలో హెచ్‌ఎం టి.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కాంతారావు, ఎస్టీ హాస్టల్‌లో వార్డెన్ యేషయ్య జాతీయ జెండాలను ఎగురవేసి ఆనాటి త్యాగధనుల గురించి వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సుబ్బారావు, రమణమూర్తి, కర్నాటి ప్రసాద్, చదువులో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ డి.సుబ్రహ్మణ్యం, జేఈ కోటేశ్వరరావు, స్వామి, వినయతుల్లా, పులుసు వీరారెడ్డి, వార్డెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం

రెంటచింతలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చౌడేశ్వరి



పోలీసు స్టేషన్ వద్ద గణతంత్ర వేడుకలు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో, కళాశాలల్లో, పాఠశాలల్లోను 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, రెంటచింతల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పేర్ల చౌడమ్మ, కార్యదర్శి అనంత కోటేశ్వరరావు ఆవిష్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కె.వెంకట నారాయణరెడ్డి, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకల ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమాలలో సర్పంచ్‌లు మున్నా చంద్రం, పోట్ల చంద్రారెడ్డి, మందలపు విజయలక్ష్మి, సీహెచ్ కిరణ్‌కుమార్, నల బాలునాయక్, వడితే సోనమ్మ, ఎంపీటీసీలు, కార్యదర్శులు జి.అనంత కోటేశ్వరరావు, సుబ్బారావు, ఏపీవో జయచంద్ర, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పిడుగురాళ్లరూరల్‌లో గణతంత్ర దినోత్సవం

పిడుగురాళ్లరూరల్: నేడు భారత దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు గర్వించదగ్గ రోజు అని ఎంపీపీ అల్లు సత్యవతిపిచ్చిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జాతీయ జెండాను ఎంపీడీవో కాశయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలలో ఆయా అధికారులు జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో గణతంత్ర దిన వేడుకలు

వెల్దుర్తి: స్వతంత్ర భారతదేశంలో 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుని సర్వసత్తాక గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందని తహసీల్దార్ కోటేశ్వరరావు నాయక్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యా వనరుల కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ పతాకానికి వందన సమర్పణ చేశారు. శిరిగిరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వి.శ్రీహరి, పీహెచ్‌సీలో వైద్యులు శ్రీరాం, ముఖర్జీబాయి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం పద్మ, ఎంపీడీఓ ప్రసాద్, సచివాలయాలలో సర్పంచ్‌లు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు, వివిధ కార్యాలయాల్లో ఆయా శాఖాధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కార్యాలయాల్లో స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు

పిడుగురాళ్లలో గణతంత్ర వేడుకలు

పిడుగురాళ్ల: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం లింగాల ధనలక్ష్మీ, సీనియర్ ఉపాధ్యాయులు అలీం బాషాలు జెండా ఆవిష్కరించారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ పీవీ ఆంజనేయులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేఎస్ చక్రవర్తి, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మురళీ గంగాధర్‌రావు, అలాగే పట్టణంలోని 17 సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్లు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్కెట్‌యార్డులో చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ వంకాయల రమేష్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మాచర్లలో గణతంత్ర దినోత్సవం

మాచర్ల: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు శుక్రవారం జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, విద్యాసంస్థలలో జాతీయ జెండాలు ఎగురవేసి సంబరాలు జరిపారు. అందులో భాగంగా మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శారదదేవి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్, శీలం వెంకటేష్‌ల ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జడ్జి సందేశాలిచ్చారు. మార్కెట్ యార్డులో చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, పట్టణంలో విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో ఈఈ హరిబాబు, పట్టణ సీఐ శరత్‌బాబు, కెనాల్స్ విభాగంలో ఏఈ హిమబిందు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రార్ ప్రశాంతి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ గోపాల్ సింగ్, ఎస్‌బీఈ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్‌రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్‌లో రిటైర్డ్ తహసీల్దార్ నర్సింహ్మయ్యలు జెండాలు ఎగురవేసి సందేశాలిచ్చారు. పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికోన్నత, బాలుర ఉన్నత పాఠశాలలు, వివిధ సచివాలయాల పరిధిలో కౌన్సిలర్లు, అడ్మిన్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రామకోటయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉదయభాను, సత్యప్రసాద్, నాగూర్ వలిలు ప్రభుత్వాసుపత్రిలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో 30 మొక్కలను రోటరీ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ, పందిరి నరసింహారావుల ఆధ్వర్యంలో నాటారు. కేసీపీ సంస్థ జీఎం వి.వెంకట రమణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు జగనన్న ప్రభుత్వం కృషి



తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పీఆర్కే

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల రూరల్: ప్రపంచ దేశాలు సైతం గర్వపడేలా భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూ.400 కోట్లతో 206 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని రాష్ట్రం నడిబొడ్డున నిర్మించి దేశ వ్యాప్తంగా ఏపీ తలెత్తుకునేలా చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసి ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయాలు, జీవితచరిత్ర భావితరాలకు తెలిసే విధంగా విగ్రహం, లైబ్రరీ, మ్యూజియం, ఆడిటోరియం వంటి వాటిని ఏర్పాటు చేసి ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అన్నారు. అంబేడ్కర్ భావజాలం, గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మిస్తున్న ప్రభుత్వం జగనన్నదేనన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, ఏజీపీ జి.వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపవరపు బ్రహ్మయ్య, బూదాల మరియమ్మ, మందా సంతోష్, జూలకంటి వీరారెడ్డి, పాపిరెడ్డి, డీటీలు వాణి, బాషా, ఆర్‌ఐ శ్రీనివాసరావు తదితరులున్నారు.

హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్

దుర్గి: నాటి ప్రతిపక్ష నేతగా, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చి ప్రజల హృదయాలలో కొలువై ఉన్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఓబులేశునిపల్లె గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్ పాటుపడ్డారన్నారు. ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలు వెచ్చించి శాశ్వత ప్రభుత్వ భవనాలను నిర్మించిన ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. ముందుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంపీపీ ఏచూరి సాయిశంకర్, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, వైస్ ఎంపీపీలు శ్రీనివాస్, యేగయ్య, పార్టీ కన్వీనర్ పెద్దబ్బాయ్, సొసైటీ చైర్మన్ రామారావు, మాచర్ల మున్సిపల్ చైర్మన్ చిన ఏసోబు, మాజీ చైర్మన్‌లు కిషోర్, రఘురామిరెడ్డి, వీరారెడ్డి, తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీడీఓ సమతావాణి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన వెంకటయ్య, బుచ్చిబాబు, నాగేశ్వరరావు, మన్నెయ్య, వెంకట్రామయ్య, సర్పంచ్ వెంకటరెడ్డి, వెంకట్రామయ్య, నరసింహారావు, కోటేశ్వరరావు, రమేష్, శివరామ్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, సీతరామయ్య తదితరులున్నారు.

ఫాతిమా మందిరంలో నవదిన ప్రార్థనలు

రెంటచింతల: స్థానిక కానుకమాత చర్చి 174వ మహోత్సవంలో శుక్రవారం జెండాచెట్టు సెంటర్లో నున్న ఫాతిమా మందిరంలో నవదిన ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడికొండూరు విచారణ గురువులు రెవ.ఫాదర్ గంజి బాలస్వామిరెడ్డి మాట్లాడారు. ప్రతి రోజు దేవునిచే ఎన్నుకోబడిన మరియతల్లిని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలన్నారు. కనికరం కల్గిన మరియతల్లి విశిష్టతను వివరించారు. కథోలికులందరూ మరియతల్లి తల్లి ఆశీస్సులు తప్పకుండా పొందాలన్నారు. ఈ దివ్యపూజాబలిలో ఫాదర్లు అగస్టీన్, ఏరువ రాజశేఖర్, బ్రదర్ నిఖిల్ తేజ, చర్చి పెద్దలు, కన్యాస్త్రీలు, భక్తులు పాల్గొన్నారు.

మహిళలకు మాట ఇచ్చి ముంచింది చంద్రబాబే

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: తాను అధికారంలోకి వస్తే డ్వాక్రా మహిళలను ఆదుకుంటానని, రుణమాఫీ చేస్తానని మహిళలను నట్టేట ముంచింది చంద్రబాబునాయుడేనని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో 2, 3, 4, 5 వార్డులకు సంబంధించిన పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శ్రీనివాస కాలనీలోని పార్కు స్కూల్‌లో 6, 7, 11, 12 వార్డుల అక్క చెల్లెమ్మలకు, అలాగే గుళ్లపల్లి డొంక సచివాలయం వద్ద 8, 10 వార్డులకు, శ్రీ చైతన్య బాలకుటీర్ స్కూల్‌లో 9, 16, 17, 18 వార్డులకు,సత్య సాయి కల్యాణ మండపం వద్ద 13, 14, 15 వార్డుల డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళలకు పూర్తిగా రుణమాఫీ చేసి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అక్క చెల్లెమ్మలకు రుణమాఫీ చేయకుండా మొండి చెయ్యి చూపించారన్నారు. 2019 ఎన్నికల ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్క చెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా ద్వారా నాలుగు దఫాలుగా రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నారన్నారు. ఒక్క పిడుగురాళ్ల పట్టణంలోనే రూ.11.98 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో, గురజాల నియోజకవర్గంలో తనను గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బారావు, పట్టణ కన్వీనర్ రామారావు, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు గఫార్, వైఎస్ చైర్మన్‌లు ముక్కంటి, జైలాబ్దిన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మెప్మా అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



పాతగణేశునిపాడు సర్పంచ్‌గా సాంబశివరావు చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్లరూరల్: పదవిలో ఉన్నప్పుడు విలువలు, విశ్వసనీయతతో పని చేయాలని, అప్పుడు ఆ పదవికి వన్నె తెచ్చినట్లు అని గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాతగణేశునిపాడు గ్రామంలో సర్పంచ్ అంగదాల సాంబశివరావు ప్రమాణ స్వీకారం, వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సంవత్సరం కల్లా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి ప్రతి మారుమూల ఎకరానికి నీరు అందిస్తామన్నారు. గతంలో రూ.3, 4 లక్షల రుణాలిస్తే ఇప్పుడు రూ.25 లక్షల దాకా రుణాలు అందిస్తున్నాయని అన్నారు. గ్రామంలో 28 గ్రూపులలో 280 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. రూ.43,20,711 డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేయటం జరిగిందన్నారు. అనంతరం సర్పంచ్‌గా అంగదాల సాంబశివరావు, ఉప సర్పంచ్ నాగుర్‌బి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్, దేవాలయ ప్రహరీ గోడను ప్రారంభించారు. మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ సత్యవతి పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

29న ఓర్వకల్లు తిరునాళ్ల వేలం పాటలు

క్రోసూరు: అచ్చంపేట మండలంలోని ఓర్వకల్లు గంగాదేవీ పేరంటాళ్లమ్మ దేవస్థానం తిరునాళ్ల సందర్భంగా ఈ నెల 29న లైసెన్సు హక్కుల వేలం పాటలు నిర్వహించనున్నట్లు శుక్రవారం దేవస్థానం ఈఓ జి.రామకోటిరెడ్డి తెలిపారు. క్రోసూరులోని వీరభద్ర మల్లేశ్వస్వామి దేవస్థానంలో ఉదయం 11 గంటలకు వేలం పాటలు జరుగుతాయన్నారు. లైసెన్సు హక్కులు ఫిబ్రవరి 23 నుంచి 25వ తేదీ వరకు, మార్చి 24 నుంచి 26వ తేదీ వరకు ఉంటాయన్నారు. పాటలో పాల్గొనే వారు రూ.10 వేలు ధరావత్తు చెల్లించాలన్నారు.

నరసరావుపేట కమిషనర్‌గా నిరంజన్‌రెడ్డి

నరసరావుపేట: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం శుక్రవారం నిర్వహించిన బదిలీల్లో నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా పి.నిరంజన్‌రెడ్డి నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న ఎం.రామ్మోహన్ నందిగామ పురపాలక సంఘానికి బదిలీ అయ్యారు.

ఆటోవాలాలు నియమ నిబంధనలు పాటించాలి



ఆటోవాలాలకు కౌన్సెలింగ్ ఇస్తున్న కారెంపూడి సీఐ చిన్న మల్లయ్య, ఎస్‌ఐ

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో నున్న ఆటోవాలాలు కచ్చితంగా ప్రభుత్వ, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కారెంపూడి సీఐ చిన్న మల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆటోవాలాలకు సీఐ కౌన్సెలింగ్ ఇచ్చి మాట్లాడారు. గ్రామాలలో పాదచారులకు, ఇతర వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది కల్గించకుండా వెళ్లాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా, మితిమీరిన వేగంతో ఆటో నడిపిన, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారిపై ఇష్టం వచ్చినట్లు ఆటోలను నిలిపిన, మైనర్లు ఆటోలు నడిపినా అటువంటి వారిపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో నడుపు సమయంలో వాహనంలో డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత పత్రాలు కచ్చితంగా ఉండాలన్నారు. సీఐ వెంట ఎస్‌ఐ వెంకట నారాయణరెడ్డి ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90100 01840 (పిడుగురాళ్ళ)
97053 46588 (మాచర్ల)
Office mail : sakshigntadvt@gmail.com